

చందుర్తి: సనుగులలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ



రుద్రంగి: చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు



రుద్రంగిలో చల్మెడ లక్ష్మీ నరసింహరావుకు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న చల్మెడ కూతురు నిహారిక, బీఆర్ఎస్ నాయకులు

# అభివృద్ధికి బాటలు వేసుకున్నాం

- యువత భవిష్యత్ కోసమే గులాబీ పార్టీ ఆవిర్భావం
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడకు మద్దతుగా పలు గ్రామాల్లో ప్రచారం



వేములవాడ: 26వ వార్డులో ఇంటింటా ప్రచారం చేస్తున్న చల్మెడ సతీమణి సునీల, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, కౌన్సిలర్లు ముప్పిడి సునంద, గూడూరు లక్ష్మి, నీలం కళ్యాణి



చందుర్తి: మహిళలతో కలిసి నినాదాలు చేస్తున్న చల్మెడ తనయ నిహారిక



చందుర్తి: జలంధర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ/ చందుర్తి, నవంబర్ 21: యువత భవిష్యత్ కోసమే బీఆర్ఎస్ ఆవిర్భవించిందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. వేములవాడ నియోజకవర్గంలోని చందుర్తి మండలం సనుగులలో ఏర్పాటు చేసిన ప్రచార సభలో ఆయన మంగళవారం మాట్లాడారు. ఆనాటి రోజుల్లో మారుమూల ప్రాంతాల్లో అనేక భయంకరమైన పరిస్థితులు ఉండేవని గుర్తు చేశారు. ఇటు పోలీసులు, అటు నక్సలైట్ల మధ్య అనేకమంది యువత ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్రం వస్తేనే బాగుపడతామని గులాబీ పార్టీని ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. తలాపున పారుతున్న గోదావరిపై ఐదు ప్రాజెక్టు కట్టి ఈరోజు గ్రామాల్లోని చెరువుల కుంటలు నింపి సస్యశ్యామలంగా మార్చామన్నారు. 60 ఏండ్లు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే ఒకే ఒక్క ప్రాజెక్టు కట్టారని, మళ్లీ అధికారం ఇస్తే మనకు చీకటి రోజులేనన్నారు. బావికి ఏ మోటరు పెడుతారో తెలువలేని దుస్థితిలో ఆ పార్టీ నాయకుడు రేవంత్ రెడ్డి ఉన్నారన్నారు. వచ్చే ప్రభుత్వంలో నిరుపేదలకు గ్రామాల్లోనే మంచి భవనాలు నిర్మించి ఇస్తామని పేర్కొన్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు తదితరులు ఉన్నారు.

## చల్మెడ గెలుపునకు కృషి చేయాలి

రుద్రంగి, నవంబర్ 21: చల్మెడ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాంతో కలిసి బీఆర్ఎస్ నాయకులతోసమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లాలని సూచించారు. చల్మెడ లక్ష్మీ నరసింహారావు కూతురు నిహారిక నాయకులతో కలిసి చల్మెడకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ కంటె రెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు జమీలా బేగం, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు దయ్యాల కమలాకర్, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చల్మెడకు మద్దతుగా ప్రచారం

రుద్రంగిలోని 96వ బూత్‌లో ఎంపీటీసీ మంచె లావణ్య-రాజేశం, బీఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. బంగారు తెలంగాణ కోసం అహర్నిషలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఇక్కడ నాయకులు బండారి నర్సయ్య, తలారి నర్సయ్య, ప్రదీప్, గంగాధర్ పాల్గొన్నారు.

## పట్టణంలో జోరుగా ప్రచారం...

వేములవాడ, నవంబర్ 21: వేములవాడ పురపాలక సంఘం పరిధిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా కౌన్సిలర్లు, పార్టీ నాయకులు మంగళవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. 26వ వార్డులో చల్మెడ సతీమణి సునీల, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వార్డు కౌన్సిలర్ ముప్పిడి సునందతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని నాంపల్లి రెండు వార్డుల్లో నాయకులు జెడల శ్రీనివాస్, నీలం శేఖర్ ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. 10వ వార్డులో కౌన్సిలర్ సిరిగిరి రామచందర్ ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించడమే కాకుండా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూనే వచ్చే ప్రభుత్వంలో చేపట్టనున్న సంక్షేమ పథకాలను వివరించారు. 11వ వార్డులో కౌన్సిలర్ యాచమనేని శ్రీనివాసరావు, 14వ వార్డులో కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, నాయకుడు నామాల లక్ష్మీరాజం, 21వ వార్డులో కౌన్సిలర్ నరాల శేఖర్, 22వ వార్డు లో కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్అభ్యర్థిని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. 12వ వార్డులో నాయకులు తీగల వెంకటేశ్వర్ రావు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి ఓట్లను అభ్యర్థించారు. 25వ వార్డులో నాయకుడు గూడూరు మధు బీడీకార్మికులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా లక్ష్మీ నరసింహారావు నుగెలిపించుకొని కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేద్దామని కోరారు. కౌన్సిలర్లు నీలం కళ్యాణి, గూడూరు లక్ష్మి, నాయకులు కొండ కనకయ్య, నర్సయ్య, రామారావు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, గోపు బాలరాజు ఉన్నారు.

## ఇంటింటా ప్రచారం

వేములవాడ రూరల్, నవంబర్ 21 : వేములవాడ, వేములవాడ రూరల్ మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. మంగళవారం శాత్రాజుపల్లి, హన్మాజీపేట, రుద్రవరం, వట్టెంల, అనుపురం, సంకెపల్లి, మల్రిపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. శాత్రాజుపల్లిలో సింగిల్ విండో చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు మద్దతుగా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. హన్మాజీపేటలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ తీగల రవీందర్‌గౌడ్ కులసంఘాల నాయకులతో మాట్లాడుతూ చల్మెడకు మద్దతు తెలుపాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ నాయకులు సలీం, బుచ్చిబాబు, అనిల్, సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

## చల్మెడ గెలుపు...అభివృద్ధికి మలుపు

కోనరావుపేట, నవంబర్ 21: వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు గెలుపు వేములవాడ అభివృద్ధికి మలుపు కావాలని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ మంగళవారం పల్లిమక్త గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. వేములవాడలో బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి, సంక్షేమం నిరంతరంగా సాగుతుందని తెలిపారు. డిదక్కడ ఆగిపోతుందని చెప్పారు. అనంతరం ఓటర్లను కలుస్తూ సీఎం కేసీఆర్‌తో లబ్ధిపొందిన పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు జిన్న అనిల్, నాగేంద్రబాబు, నాయకులు ఉన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేయండి


అవ్వా ..కూలి పనికి పోతుండ్రా అని పలుకరిస్తూ ఎండ్ల బండి మీద పనికి వెళ్తున్న కూలీలతో మాట్లాడుతూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి చల్మెడకు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. మామిడిపల్లిలో స్థానిక నేతలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు జవ్వాజి మల్లయ్యగౌడ్, మోకిడె శ్రీనివాస్, వార్డు సభ్యులు తక్కళ్ల ఎల్లారెడ్డి, ఎండ్రాల రాజు, కులేరు రవీందర్, నేతలు పన్నాల లక్ష్మారెడ్డి, కొక్కుల రాజు, జవ్వాజి రవీందర్, రాములు పాల్గొన్నారు. కోనరావుపేటలో సింగిల్ విండో డైరెక్టర్ కరెడ్ల రమేశ్‌రెడ్డి, నేతలు గంగసాని రమణారెడ్డి, మందాల శ్రీనివాస్, నిమ్మపల్లిలో రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు గోగు ప్రతాపరెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు.

## చల్మెడ నిహారిక ప్రచారం

చందుర్తి, నవంబర్ 21: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కూతురు నిహారిక మంగళవారం మూడపెల్లి, గోస్కులపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహిళలకు బొట్టు పెడుతూ తమ తండ్రిని ఆశీర్వదించాలని కోరారు. మాజీ సర్పంచులు జువ్వాడి అనిల్‌రావు, సంటి బాబురావు, బొప్ప వెంకన్న, పుల్కం రవి, వట్టిమల్ల లక్ష్మణ్, మట్టిమల్ల రవి, కట్కూరి ఏలియా, బద్దం బాబు రెడ్డి ఉన్నారు.

## చల్మెడ భరోసా

కిష్టంపేట గ్రామానికి చెందిన ఊగిలె జలంధర్ డెయిరీ ఫామ్ నిర్వహిస్తున్నాడు. గేదెలకు గడ్డి వేసేందుకు చాప్‌కట్టర్‌ను వినియోగించగా చేతి వేళ్లు కోల్పోయి దుర్భర పరిస్థితిని అనుభవిస్తున్నాడు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ ఇంటింటా ప్రచారంలో భాగంగా జలంధర్‌ను కలిసి యోగక్షేమాలను తెలుసుకుని ఆర్థికంగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సర్పంచ్ అంబేరు కల్పన, నాయకులు నరేశ్, రమేశ్, ఇస్మాయిల్ ఉన్నారు.



కోనరావుపేట : పల్లిమక్త గ్రామంలో చల్మెడకు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, నేతలు



కోనరావుపేట : చల్మెడకు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేస్తున్న నేతలు



వేములవాడ రూరల్ : శాత్రాజుపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు